# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్

## సంగ్రహణాత్మక మదింపు - II

## 6వ తరగతి - తెలుగు

విద్యార్థి పేరు : ........................................... సమయం : $2\frac{1}{2}$ గం॥

రోల్ నెంబర్ : ....................... ...................

| విద్యాప్రమాణం | I | II | III | IV | V | VI | VII | మొత్తం గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | | | | |

---

**I. ఓ కూనలమ్మ! గేయాన్ని వినిపించి, కింది ప్రశ్నలకు సమాధానాలు చెప్పించండి.**

1. ఓ కూనలమ్మ! గేయం ద్వారా ఆరుద్రగారు ఏమి కోరుకుంటున్నారు?
2. వ్యక్తికి మంచి పేరు రావాలంటే ఏం చేయాలి?
3. భాగవతాన్ని ఎవరు రాశారు? అది ఏం తెలియజేస్తుంది?
4. ఈ గేయంలో నీకు నచ్చిన అంశం ఏది? అది ఎందుకు నచ్చింది?

**II. ఈ కింది ప్రశ్నలకు అడిగిన విధంగా సమాధానాలు రాయండి.**

**(అ). కింది పద్యాన్ని చదివి, భావాన్ని సొంత మాటల్లో రాయండి.**

పరహితము లేని సంపద
ధరనెవ్వడు గూర్చెనేని దక్కకపోవున్
మురిపెంబున జుంటీగలు
మరి కుడువక గూర్చు తేనె మార్గము సుమతీ!

**(ఆ) కింది పేరా చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

ఒకరోజు అంతర్జాతీయ స్థాయి ప్రపంచ కప్ క్రికెట్ టోర్నమెంట్ (వన్ డే) 2011ను అంతర్జాతీయ క్రికెట్ సమాఖ్య (ఐ.సి.సి) నిర్వహించింది. ఇది ఫిబ్రవరి 18వ తేదీ నుండి ఏప్రిల్ 2వ తేదీ వరకు జరిగింది. ఈ టోర్నమెంట్‌ను. భారత్, శ్రీలంక, బంగ్లాదేశ్‌లు సంయుక్తంగా నిర్వహించాయి. దీనిలో 14 దేశాలు పాల్గొన్నాయి. ముంబాయిలోని వాంఖేడే స్టేడియంలో భారత్, శ్రీలంకల మధ్య జరిగిన ఫైనల్

మ్యాచ్‌లో భారత్ విజేతగా నిలిచింది. ఈ టోర్నమెంట్‌లో యువరాజ్ సింగ్ మ్యాన్ ఆఫ్ ది సిరిస్‌గా ఎంపికయ్యాడు.

**ప్రశ్నలు:**

1. 2011 ప్రపంచకప్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఏయే దేశాలు నిర్వహించాయి?
2. నీకు నచ్చిన క్రికెట్ క్రీడాకారుడెవరు? ఎందుకు?
3. ఫైనల్ మ్యాచ్ ఎక్కడ జరిగింది? అందులో విజేత ఎవరు?
4. మీకు తెలిసిన ఆటల పేర్లు రాయండి. అందులో మీ కిష్టమైన ఆట ఏది?

**(ఇ)క్రింది పేరాను చదివి తప్పులను గుర్తించండి. వాటిని సరిచేసి, పేరాను తిరిగి రాయండి.**

మన సాతంత్రానికి గుర్తు అయిన జెండాను ఎగరేయాలి. ఇది ఎందరో వీరుల పాణలను లెక్క చేయకుండా పోరడి సాధించినది. దీన్ని చూసినప్పుడు మన దేశీయులకు కొత్త ఉతాహం పుడుతుంది. ఇది బారత దెశమంతటా కనిపించాలి.

## III. కింది ప్రశ్నలకు అడిగిన విధంగా సమాధానాలు రాయండి.

**(అ) కింది లఘు ప్రశ్నలలో ఏవైన మూడింటికి సమాధానాలు రాయండి.**

1. ఎక్కువ భాషలు నేర్చుకోవడం వల్ల మనకు కలిగే లాభం ఏమిటి?
2. కీర్తిని గడించాలంటే ఏం చేయాలి? చరిత్రలో కీర్తిని గడించిన వ్యక్తుల పేర్లు రాయండి?
3. గుడిగంటలు నిరంతరం మోగాలంటే ప్రజలు ఎలా మారాలి?
4. జారిన గుండె కథలో ముసలి తండ్రి తన కొడుకులు, కూతురి ని గురించి ఏం చెప్పాడు?
5. ఏ పనిలోనైనా విజయం సాధించాలంటే ఏం చేయాలి?

**(ఆ) కింది వ్యాసరూప ప్రశ్నలలో ఏవైన రెండింటికి సమాధానాలు రాయండి.**

6. మీ గ్రామంలో ఉన్న తాగునీటి సమస్యను గురించి గ్రామ సర్పంచ్ / సంబంధిత అధికారికి లేఖ రాయండి.
7. స్నేహబంధం కథను మీ సొంత మాటల్లో రాయండి.
8. హెలెన్ వ్యక్తిత్వాన్ని గురించి పది వాక్యాలు రాయండి.

## IV. కింది ప్రశ్నలకు అడిగిన విధంగా సమాధానాలు రాయండి.

### (అ) కింది పదాలకు అర్థాలు రాసి వాటితో సొంత వాక్యాలు రాయండి.

1. పతాకం : .........................
2. జగడం : .........................
3. యుక్తి : .........................
4. వసుధ : .........................

### (ఆ) కింది ప్రకృతి పదాలను వికృతి పదాలతో జతపరచండి.

| | | |
|---|---|---|
| 1. కీర్తి | (   ) | అ. బాస |
| 2. స్నేహం | (   ) | ఆ. సత్తి |
| 3. భాష | (   ) | ఇ. నెయ్యం |
| 4. శక్తి | (   ) | ఈ. కీరితి |

### (ఇ) కింది వాక్యాలను వ్యతిరేక వాక్యాలుగా మార్చి రాయండి.

1. తన కోపమే తనకు శత్రువు.
2. వర్షాలు పడినందుకు రైతులు సంతోషించారు.
3. కష్టపడితే దేనినైనా సాధించవచ్చు.
4. బాగా చదవకపోతే మార్కులు రావు.

## V. కింది ప్రశ్నలలో ఏదేని ఒక ప్రశ్నకు సమాధానం రాయండి.

1. ప్రకృతి అంటే చెట్లు, పక్షులు, కొండలు, చెరువులు మొదలగునవి కదా! ఈ చిత్రాన్ని గీచి దానిని వర్ణిస్తూ పది వాక్యాలు రాయండి.
2. మణిపూసలు పాఠంలోని పద్యాల ఆధారంగా 5 నీతి వాక్యాలు రాయండి.
3. "మేముసైతం" పాఠంలో లింగమ్మ, తాతయ్యకు రాసిన ఉత్తరం ఆధారంగా సంభాషణ రాయండి.

## VI. **కింది ప్రశ్నల్లో ఒకదానికి సమాధానం తెలపండి.**

1. "ఆకాశం నిండా స్వాతంత్ర్యపు జెండా" పాఠంలో మీకు నచ్చిన పదాలు / వాక్యాలు ఏవి? ఎందుకు నచ్చాయో తెలపండి?
2. మీరు చదివిన మంచి గేయం / పద్యం / కథను గురించి చెప్పండి?
3. మీ తరగతి / పాఠశాలలో బాగా పాటలు పాడే వారిని గూర్చి ప్రశంసిస్తూ చెప్పండి?

## VII. **కింది వాటికి అడిగిన విధంగా సమాధానాలు రాయండి.**

1. **సోమనాద్రి** అడవికి వెళ్ళాడు. (గీత గీచిన పదం ఏ భాషభాగం)
2. హిమాలయ పర్వతాలు **అందంగా** ఉన్నాయి. (గీత గీచిన పదం ఏ భాషభాగం)
3. 'ఒకప్పుడు'. (ఈ పదాన్ని విడదీసి సంధి పేరు రాయండి)
4. విక్రమార్కుడు నదికి వెళ్ళాడు.
   విక్రమార్కుడు స్నానం చేశాడు. (ఈ వాక్యాలను కలిపి ఒకే వాక్యంగా రాయండి)